# నీ కాలి గజ్జెల పట్టీలు Ni Kaali Gajjela Pattilu Lyrics in Telugu

పిల్ల నీ కాలి గజ్జెల పట్టీలు
నీ సేతి గాజుల సైగాలు
నీ ముద్దు మాటల పిలుపులు
నన్ను రమ్మంటున్నాయి అమ్మలు

ఊరికి పోయేటి తోవాలు
నడి మధ్యన వాగులు వంకాలు
నాకేమో మస్తుగా భయ్యాలు
తోడురమ్మని పిలిచనోయి బావాలు

అయ్యో దేనికే పిల్ల భయాలు
నీ తోడుగా నేనున్నా అమ్మలు
నువ్వు నాపైనా చూపే ప్రేమలు
నా గుండెలో నింపాయి ధైర్యాలు

నా సక్కని సుక్కా ప్రేమాలు
నీపై కలకాలంముంటాయి అమ్మలు

నీ కాలి గజ్జెల పట్టీలు
నీ సేతి గాజుల సైగాలు
నీ ముద్దు మాటల పిలుపులు
నన్ను రమ్మంటున్నాయి అమ్మలు

ఆ రాజన్న సిరిసిల్ల చిరాలు కట్టుకొని అమ్మలు
పచ్చని పైరుల్లో నడిచొస్తే నా గుండెల్లో ఏదో సంతోషాలు
తల మీద సుట్టావు రుమాలు చేతికి తొడిగావు కడియాలు
పైనంగా తిప్పావు మీసాలు అది చూసి నాలో ఆనందాలు

నిన్ను జేసుకుంటా గారాలు పెట్టమాకు పైపై బేరాలు
అయ్యో పెట్టబోను బేరాలు నాకు ఇష్టమే నీ గారాలు
కోటి ఆశల నా కలల ప్రపంచంలో నువ్వు నిజమల్లే వచ్చావు అమ్మలు

నీ కాలి గజ్జెల పట్టీలు
నీ సేతి గాజుల సైగాలు
నీ ముద్దు మాటల పిలుపులు
నన్ను రమ్మంటున్నాయి అమ్మలు

ఆ గోదారి అలలెల్ల ప్రేమాలు పొంగి పొర్లేనే అమ్మలు
నీ పైన నా కోటి ఆశలు నా మనసంతా నువ్వే అమ్మలు
నీ ప్రేమకు పడిపోయా బావాలు నీ మాటను దాటని సీతాలు
నువ్వు సై అంటూ జేసింది సైగాలు ప్రేమ అల్లుకుపోతానోయ్ బావాలు

రంగు రంగు కొత్త లోకాలు మనమందులో ప్రేమ జంటాలు
నీ సరసన ఉంటే సరదాలు ప్రతిరోజు పండగే బావాలు

భారత్లిర్క్స్.కోమ్
నా బంధము నువ్వే బలగం నువ్వే బతుకు బాటల్లో వెలుగు నువ్వే

నీ కాలి గజ్జెల పట్టీలు
అబ్బా నీ కాలి గజ్జెల పట్టీలు
నీ సేతి గాజుల సైగాలు
నీ ముద్దు మాటల పిలుపులు
నన్ను రమ్మంటున్నాయి అమ్మలు

అరె ఊరికి పోయేటి తోవాలు
నడి మధ్యన వాగులు వంకాలు
నాకేమో మస్తుగా భయ్యాలు
తోడురమ్మని పిలిచనోయి బావాలు

అయ్యో దేనికే పిల్ల భయాలు
నీ తోడుగా నేనున్నా అమ్మలు
నువ్వు నాపైనా చూపే ప్రేమలు
నా గుండెలో నింపాయి ధైర్యాలు

నా సక్కని సుక్కె ప్రేమాలు
నీపై కలకాలంముంటాయి అమ్ములు
లలలల లలలల
లలలల లలలలల.

*More Lyrics from [Aaryan Music]*